వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## భువనగిరిపల్లె లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



**రాజంపేట అర్బన్, నవంబరు 11 ప్రభాతవార్త** రాజంపేట పట్టణం భువనగిరిపల్లె లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలుగుదేశంపార్టీ నాయకులు గంటా నరహరి పేర్కొన్నారు. శనివారం నరహరి లక్ష్మీనరసింహస్వామికి వెండి కిరీటాన్ని వితరణ చేశారు. అనంతరం జనసేన నేత మలిశెట్టి వెంకటరమణ, మాజీ ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ వెంకటేశ్వర్‌రావులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు వీరికి ఆలయ పూజారులు, ధర్మకర్తల మండలి ఆలయ సాంప్రదాయ మేరకు స్వాగతం పలికారు. అన్నదాన కార్యక్రమానికి గంటా నరహరి లక్షా 16 వేల రూపాయలు అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా గాలిగోపురం నిర్మాణానికి 15 లక్షలు అందజేస్తామని ప్రకటించారు. జనసేన అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ 5 లక్షలు అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు నాగా సుధాకర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఎం.సుబ్బనరసయ్య, నరసింహా, హరి ప్రసాద్, మాజీ సర ్పంచ్ లక్ష్మీనరసయ్య, కంబాయిగారి నరసింహులు, టిడిపి గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

**ములకలచెరువు, నవంబర్ 11 ప్రభాతవార్త :** టపాకాయలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ అగ్నిమాపక అధికారి శివయ్య ప్రజలకు సూచించారు. టపాకాయాలు కాల్చేటప్పుడు నూలుదుస్తులు ధరించి జాగ్రత్తలు పాటించాలన్నారు. చిన్నపిల్లలు కాల్చేటప్పుడు పెద్దలు పక్కనే ఉండాలన్నారు. టపాకాయలను గడ్డివాములు మీద పడకుండా చెత్తనిల్వ ఉండే చోట కాల్చరాదన్నారు. ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే వెంటనే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయాలన్నారు. ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం పరిధిలో 24 టపాకాయలు దుకాణాలకు అనుమతి మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు.

## స్టాఫ్‌నర్సు భర్తీలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలి

**కడప ఎడ్యుకేషన్, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీ పరిధిలో జరుగుతున్న స్టాఫ్ నర్సు భర్తీలలో అనేక అక్రమాలు జరిగాయని వెంటనే రాష్ట్ర వైద్య ఉన్నతశాఖాధికారులు స్టాఫ్ నర్సు భర్తీలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయరవ్దన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా భర్తీ చేస్తున్న స్టాఫ్ నర్సు ఉద్యోగాలలో అనేక మందికి అన్యాయం జరుగుతుందని, ప్రాణాలకు తెగించి రోగులకు సేవలు అందించిన స్టాఫ్ నర్సులకు సర్వీసు వెయిటేజీ మార్కులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినప్పటికీ దానిని పరిగణలోకి తీసుకోకుండా ఆర్డీ పరిధిలోనే అధికారులు వారికి ఇష్టం వచ్చినట్లు భర్తీ చేస్తున్నారని ఆయన వాపోయారు. అనేక మంది అర్హులైన సీనియార్టీ స్టాఫ్ నర్సులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు విడుదల చేసిన లిస్టులో వారి పేరు లేకపోవడంతో అనేక అనుమానాలకు తావిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీనియారిటీ స్టాఫ్ నర్సులు వారు పనిచేస్తున్న వారికి సర్వీస్ మార్కులు కలపకుండా ఆర్డీ ఆఫీస్‌లో పనిచేసే అధికారులు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ స్టాఫ్ నర్సులు తమ యొక్క మార్కులను కలిపితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని ఆర్డీ ఆఫీసు వెంబడి తిరుగుతున్నా కూడా వారికి మార్కులు కలపకుండా వారి జీవితాలతో చలగాటమాడుతున్నారని ఆయన వాపోయారు. మంగళవారం నాడు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కడప ఆర్డీ కార్యాలయం ఎదుట స్టాఫ్‌నర్సు భర్తీలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని ధర్నా కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు





**కడప క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:** కడప నగరంలోని కడప-రాయచోటి రహదారిలో రైల్వే వంతెన దాటిన తరువాత శ్రీకృష్ణదేవాలయం కూడలిలో శనివారం రెండు మోటారు బైకులు వేగంగా ఢీకొనడంతో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న కడప తాలూకా పోలీసులు ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. అప్పటికే తీవ్ర గాయాలపాలైన వారిని చూసి స్థానికులు 108 వాహనాలకు సమాచారం అందించారు. వారు వచ్చి వెంటనే తీవ్రంగా గాయపడిన ఐదుగురిని రిమ్స్‌కు తరలించారు. ఈ సంఘటనలో పోలీలకు క్షతగాత్రుల బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కడప నగరంలోని చిన్నచౌకు పరిధిలో రామకృష్ణనగర్‌కు చెందిన జమ్మి గురుప్రసాద్(40) అనే వ్యక్తి సప్లయర్స్‌కు సంబంధించిన పనులను చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. తనతో పాటు పనిచేసే ఆజాద్‌నగర్‌కు చెందిన శివ(35) అనే వ్యక్తిని ఇంటి దగ్గరికి వెళ్లి తన మోటారు సైకిల్‌లో ఎక్కించుకొని కడప నగరంలోకి బయలుదేరారు. మరో వైపు భగత్‌సింగ్‌నగర్‌కు చెందదిన పఠాన్ మస్తాన్(30), మహమ్మద్‌గౌస్(18), మౌలాలీ(16) అనే ముగ్గురు ఒక మోటారు సైకిల్‌పై వేగంగా నగరంలోకి బయలుదేరారు. సంఘటనా స్థలంలోకి చేరుకునే సరికి రెండు మోటారు బైకులు ఢీకొన్నాయి. ఈ క్రమంలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిని కడప తాలూకా సీఐ రాజా తమ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కలెక్టర్ అభినందనలు అందుకున్న మౌలానా ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు షబ్బీర్



**కడప వైద్యవిభాగం, నవంబరు 11, ప్రభాతవార్త:** కడప నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న స్పందన హాలులో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి ఉత్సవాలు, జాతీయ విద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ చేసిన సేవలను అభినందించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షబ్బీర్ తమ సొసైటీ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరిస్తూ జిల్లా కలెక్టరు అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శనేశ్వరస్వామి వారికి మహాతైలాభిషేకం



**వాల్మీకిపురం, నవంబరు 11 ప్రభాతవార్త:** పట్టణ పొలిమేర్లలోని ధర్మపతంలో వెలసిన శ్రీశనేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పురస్కరించుకుని సాయంత్రం కాలం సమయంలోని ప్రదోషకాలంలో శనీశ్వరస్వామి వారికి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మహాతైలాభిషేకం నిర్వహించారు. అంతకు ముందు ఉదయం నుంచే స్వామివారికి జలాభిషేకం, క్షీరాభిషేకం, పంచామతాభిషేకంతో పాటు విశేష పూజలు నిర్వహించారు. ఏలినాటి శని, అష్టమ, అర్ధాష్టక వక్ర, కంటక, జన్మశని తదితర దోష నివారణ పూజలను అర్చకులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు, రాజుస్వామి, అభిరాంస్వామి, ఆలయ అభివద్ది కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీవారికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త** :పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీవారికి ట్రస్టుబోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. సిద్దవటం రోడ్డులని గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి , అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచారి ఆధ్వర్యంలో తెల్లవారుఝామునే అబిషేకం, కుంకుమార్చన నిర్వహించారు.

ప్రత్యేక ఉభయదాతలుగా మెంటా వెంకట నాగేశ్వరరావు, సతీమణి లక్ష్మినారాయణమ్మ, మాలేపాటి సుధాకర్, సతీమణి సుప్రియ తో పాటు పలువురు ఉభయదారులకు స్వామివారి సన్నిదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణతోట పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్

**రాయచోటి, నవంబరు 11, ప్రభాతవార్త:** భారతదేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఆయన 136వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటిలోని ఎస్పీ కార్యాలయంలో భారతదేశ మొదటి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం మరియు జాతీయ మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు మరియు స్వతంత్ర భారతదేశంలో మొదటి విద్యాశాఖామంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేశారని యూజీసీ, ఐఐటీ, ఐఐఎంల ఎస్థాపనలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన చేసిన సేవలకు గాను 1992లో ఆయనకు భారతరత్న పురస్కారంతో సత్కరించారన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ మతసామరస్యాన్ని ఉచిత విద్య యొక్క ప్రాముఖ్యతను దేశానికి చాటిన నాయకుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. జిల్లా ప్రజలందరూ మత సామరస్యంతో మెలగాలని పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషాతో సహా పలువురు ప్రజా ప్రతినిధులు జాతీయ విద్యా దదినోత్సవాన్ని మరియు మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలఉ వేసి ఘనంగా నివాళి అర్పించారు.



# జ్వరాలు ప్రభలకుండా నివారణ చర్యలు చేపట్టాలి

**సంబేపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:** సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారిపల్లె సమీపంలో జగనన్న కాలనీలో జ్వరాలు ప్రభలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కొండయ్య తెలిపారు. శనివారం జగనన్న కాలనీని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబేపల్లె ఆరోగ్య కేంద్రంలో నలుగురు హెల్త్ సూపర్‌వైజర్లు ఉన్న ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ఒక మలేరియా కేసు నమోదు అయిందన్నారు. దీంతో వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయడంతో సిబ్బంది లార్వా సర్వే, ఫీవర్ సర్వే, స్ప్రేయింగ్ కార్యక్రమం చేపట్టారు. జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విద్యాధికారి కె.బలరామరాజు, నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలో జ్వరాలు ప్రభలకుండా వైద్య సిబ్బంది అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. అందరికీ రక్తపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఇవ్వాలని సూచించారు.

ప్రతి వారం లార్వా నివారణకు అబేట్ స్ప్రేయింగ్ చేయాలని ఆదేశించారు. నివాసం ఉన్న అందరూ దోమ తెరలు వాడుకోవాలని ఇంటి చుట్టూ దోమల అభివృద్ధి చెందకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరాలు ప్రభలకుండా ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది డి.రామచంద్ర, మెహరున్‌బీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**గోపవరం,నవంబర్ 11 ప్రభాతవార్త;** మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి అశ్వయుజ మాసం నాల్గవ చివరి శనివారం వేకువ జామునుంచి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు.ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దరి ్శంచు కొంటున్న వారి సమస్యలు వెంటనే పరిస్కారం అవుతున్నాయి.ఆలయ పూజారి పెంచలయ్య అందించే ఉత్తమ మైన సేవల పట్లా ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు.స్వామి కార్యక్రమాలను వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలను పంపిణీ చేసారు.గట్టుపల్లె వెంకట సురేష్ ధర్మపత్ని హేమలత వారి కుటుంబ సభ్యుల ఆర్ధిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.మాస శివరాత్రి శని త్రయోదశి సందర్బంగా అమ్మ వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

## లైసెన్సు లేని టపాకాయలు సీజ్

**పీలేరు, నవంబరు 11 ప్రభాతవార్త:** స్థానిక కాకతీయ స్కూల్ కు దగ్గరలో గల సాంబశివారెడ్డికి చెందిన ఇంటిలో రూ.రెండు లక్షలు విలువచేసే లైసెన్సులేని టపాకాయలను పెద్దలసమక్షంలో సీజ్‌చేశామన్నారు. ఈదాడిలో ఎక్సైజ్ పోలీసుశాఖ, సీఐ మోహన్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది దాదిచేసి టపాకాయలను సీజ్‌చేశామన్నారు.



## 60 లీటర్ల సారా స్వాధీనం- 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**పీలేరు, నవంబరు 11 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా ఎస్ఈబీ అడిషినల్ ఎస్పీ డాక్టర్ రాజ్‌కమల్ ఆదేశాల మేరకు డివిజనల్ టాస్కుఫోర్సు మదనపల్లె సిబ్బంది, ఇంటిలిజెన్సు టీమ్ రాయచోటి సిబ్బందితో కలిసి మండలంలోని తలపుల వద్ద గల జంగంపల్లె గ్రామం చుట్టుపక్కల ఉన్న అడవి ప్రాంతంలో శనివారం దాడులు చేయగా 60 లీటర్ల సారాయి స్వాధీనం చేసుకుని 200 లీటర్ల బెల్లం ఊట ఉండగా ధ్వంసం చేసి కేసు నమోదుచేశామన్నారు. ఈదాడులలో పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, డీఎఫ్ టీ మదనపల్లె టీమ్ ఎస్సై బాబు, ఇంటెలిజెన్సు టీమ్ రాయచోటి సిబ్బంది పాల్గొన్నారు.



## డికేటీ భూములపై కీలక మార్గదర్శకాలు

**రాయచోటి, నవంబర్11, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం డికేటీ పట్టా భూములపై కీలక నిర్ణయం తీసుకుంటూ మార్గదర్శకాలను జారీ చేసింది. డీకేటటీ భూములు పట్టా పొంది పదేళ్లు దాటితే వాటిని నిషేధిత జాబితా 22ఎ నుంచి తొలగించాలని సాఫారసును చేస్తూ ఈ మేరకు రెవిన్యూ శాఖ తాజాగా మార్గదర్శకాలను జారీ చేసింది. నిషేధిత జాబితా నుంచి తొలగించే డికేటీ పట్టాల లబ్దిదారుల వివరాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 5న ప్రకటించాలని జిల్లా రెవిన్యూ అధికారులను ఆదేశించింది. అయితే చెరువులు, కాలువలు, ఫారెస్టు భూముల్లో డికేటీ పట్టాలపై ఆంక్షలు విధించింది. పట్టాలను నిషేధిత జాబితా నుండి తొలగించ వద్దంటూ ఆ మార్గదర్శకాలల్లో కోరింది. అంతేకాదు ఇలాంటి స్థలాల్లో డికేటీ పట్టాలను పొందిన లబ్దిదారులకు ఎటువంటి యూజమానహక్కులు వర్తించవు అని ప్రభుత్వం తెలిపింది. డికేటీ పట్టాలను నిషేధిత జాబితా నుండి తొలగించాలని నిర్ణయిస్తూ రాష్ట్రప్రభుత్వం జులై31న ఆర్డియన్స్ జారీ చేసింది.ఆర్డీఓ, జేసి, కలెక్టర్‌లు కీలక బాధ్యత డికేటీ భూముల పట్టాలు నిషేధిత జాబితా నుండి తొలగించే ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. సంవత్సరాల తరబడి డికేటీ పట్టా భూముల్లో ఉంటున్న లబ్దిదారులువివరాలను సేకరించే బాధ్యత విఆర్‌ఓలు అని తేల్చి చెప్పింది. అసైన్డ్ కమిటీ సమావేశం మినిట్స్ అధారంగా ఆ స్థలంలో పట్టాదరుడు ఉన్నారా లేక వారి వారసులు ఉన్నారా అన్నది గమనించాలి అని స్పష్టం చేసింది. పట్టాలు జారీ అయిన ప్రాంతం చెరువులు కాలువలు పరిదిలో ఉందా లేదా అనేది పరిశీలించాలని సూచించారు. అంతేకాదు నిషేధిత జాబితా నుండిఆ డికేటీ పట్టాతలను తొలగించేందుకు గల అర్హతలను ఒక నివేధికలో పొందుపరచాలని దాన్ని తాహశీల్దారుకు అందజేయాలని, అనంతరం తాహశీల్దారు ఆ నివేధికలను పరిశీలించి గ్రామ విర్డు సచివాలయంలో ప్రకటించాలని తెలలిపారు. అలాగే ఈ అంశాలపై వారం రోజుల్లో అభ్యంతరాలు స్వీకరించబడడం, చర్యలు తీసుకోబడడం జరుగుతుందని తెలలిపారు. డికేటీ పట్టాలునిషేదిత జాబితా నుండి తొలగించేందుకు అర్హత ఉంటే అధికారులు కలెక్టర్, జిల్లా రిజస్టార్‌కు సిపార్సు చేయాలి అని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

## టపాసుల దుకాణాలు కళకళ

**పీలేరు, నవంబరు 11 ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలోని మార్కెట్‌యార్డు లో వెలసిన టపాకాయల దుకాణాలు చిన్న, పెద్ద పిల్లలతో కళకళలాడుతుంది. ఆంధ్రుల అతి పెద్ద పండుగ దీపావళి కావున ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకోవడం ఆనవాయితీ, టపాకాయల దుకాణాల వద్ద ప్రజలు టపాకాయలు కొనుగోలుచేయడం దుకాణాల యజమానులు ప్రమాద నివారణ చర్యలు తీసుకుని జాగ్రత్తలు వహించారు. దుకాణాల వద్ద సందడి నెలకొంది.



# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బాణాసంచా దుకాణాలు

**ఓబులవారిపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:** రైల్వేకోడూరు నియోజకవర్గంలో బాణాసంచా దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అనుమతుల పేరుతో అడ్డగోలుగా అమ్మకాలు కొనసాగుతున్నా అధికారులు మాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్నాయి. అంతేకాకుండా టపాసుల దుకాణాల్లో అనుమతుల్లో అన్ని శాఖల అధికారులకు సరిపెట్టుకొని బాణాసంచా అంగళ్లకు అనుమతులు నిబంధనలకు నీళ్లు వదిలారని పలువురు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాల్లోనూ ఇదే తంతు వ్యాపారాలు సాగిస్తున్నారన్న విమర్శలున్నాయి. అంతేకాకుండా బాణాసంచా దుకాణాల యజమానులు కొనుగోలు ఒక ధర అయితే.. అమ్మకాలు డబుల్ రేట్లకు అమ్ముతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దుకాణాదారులు వారికి ఇష్టం వచ్చినట్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం టపాసుల విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వేమిరెడ్డి 10 లక్షల విరాళం



బుచ్చి నవంబర్ 11 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి 10 లక్షల న్ని రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విరాళంగా ఇచ్చారు. ఇటీవల బుచ్చిరెడ్డిపాళెం పర్యటన సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆలయానికి తన వంతు గా విరాళం ప్రకటించారు. ఈనేపద్యంలో ఆలయ కమీటికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రతినిధులు చేతుల మీదుగా 10 లక్షల చెక్కు అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ కమీటి ఛైర్మన్ కేతరాజు కేశవరావు, వైఎస్ ప్రెసిడెంట్ కె.కోటేశ్వర రావు, గౌరవాద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, జాయింట్ సెక్రటరీ కాసా శ్రీనివాసులు, దర్శి బా లు, హరిరెడ్డి,గుబ్బా సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వనమాలగా మారిన ఉపాధ్యాయుడు
### ఇంటినే బృందావనంగా మార్చాడు





**బుచ్చి నవంబర్ 11 ప్రభాతవార్త** ఆయనకు చెట్లంటే ఎంతో ఇష్టం...... ఇంటి ఆవరణ మొత్తం సుమారు 2 వందల రకాల చెట్లను పసిబిడ్డలకన్నా మిన్నగా పెంచారు..... వృత్తి పరంగా ఉపాధ్యాయుడైనా ఆయనకు పరోపకారం అంటే చాలా ఇష్టం. బుచ్చిరెడ్డిపాళెం మండలం కట్టుబడిపాళెంకి చెందిన జిల్లా స్థాయి అవార్డు గ్రహీత చీదరాల చెన్నయ్య, ఆయన ఇంటినే బృందవనంగా మార్చేశారు. ఇంటి ఆవరణంలో పండ్ల చెట్లు,పూలచెట్లు, ఆయుర్వేద మొక్కలు నాటి వాటిని ఎంతో చక్కగా పెంచుతున్నారు. చెట్లకుకాసిన జామకా యలు,ఇతర పండ్లను పిల్లలకు ఇచ్చి వారిని ఆనందింప చేస్తుంటారు. మార్కెట్‌లో మంచి చెట్టు కనబడితే ఆయన ఇంట్లో ఉండాల్సిందే.దానికి తోడు ఆయన సామాజిక,సేవా కార్యక్రమాలను గుర్తించి ఇటీవల ఆయనకు గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని కూడా అందజేశారు. సేవా కార్యక్రమాలలో విద్యార్థులను కూడా భాగస్వాములు చేస్తుంటారు.దేశనాయకులు, వారి చరిత్రలు, వంటివి విద్యార్థులకు బోదిస్తే వారిని ఉత్తేజ పరుస్తుంటారు. " వృక్షోరక్షిత రక్షితః " అన్న పెద్దలు చెప్పిన మాటను ఆయన నిజం చేస్తున్నారు.చెట్లను నాటే విషయమై ఆయన మాట్లాడుతు రోజురోజుకి పెరిగిపోతున్న భూతాపాన్ని తగ్గించాలంటే ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని వాటిని కాపాడాలని చెబుతున్నారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చునని తద్వారా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు. ఆయన చేసే ప్రతి కార్యక్రమాన్ని ఆయ న సతీమణి పద్మ వెనుకుండి ప్రోత్సహిస్తుంటారు.మొక్కలు నాటడం వల్ల ప్రజలకు పరిపూ ర్ణమై న,స్వచ్ఛమైన గాలి (ఆక్సిజన్) దొరుకుతుందని తద్వారా అందరు ఆరోగ్యంగా ఉంటారని చెబుతు న్నారు.ప్రతి ఒక్కర్ని మొక్కలు నాటమని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

## జగనన్న ప్రగతి పథకం పోస్టర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, నవంబరు 11 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి 'జగనన్న ప్రగతి పథకం ర్యాలీ' పోస్టర్లను ఆవిష్కరించారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 18వ తేది జగనన్న ప్రగతి పథకం ర్యాలీ జరుగుతుందన్నారు. విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి నేతలు చెన్ను ప్రసాద్‌రెడ్డి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, షాహుల్ హమీద్, వెంకటేశ్వరరెడ్డి, పరుసు మాల్యాద్రి, అల్లూరు నేతలు దండా కృష్ణారెడ్డి, నీలంశెట్టి సాయికుమార్, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించండి



**నెల్లూరు నవంబర్ 11, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక 2024 ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపుకి ప్రతిఒక్కరు సహకరించాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కోరారు. శనివారం నగరంలోని పప్పులవీధిలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. మొదట పప్పులవీధిలో ఉన్న వినాయకస్వామి గుడిలో వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు ప్రతి దుకాణానికి వెళ్ళి బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను అందిస్తూ టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. 2024లో టీడీపీ గెలుపుకు తప్పకుండా మా సహకారం అందిస్తామని ఎంతోమంది దుకాణాదారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వమంటే ప్రజల శ్రేయస్సు చూడాలని తెలిపారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి అవే పట్టడం లేదన్నారు. అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు, అరాచకాలు చేయడమే లక్ష్యంగా వైసీపీ పని చేస్తుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. నగరంలో రాక్షసపాలన కొనసాగుతోందని మండిపడ్డారు. నెల్లూరు నగరం అభివృద్ధి చేయాలంటే టీడీపీకే సాధ్యమన్నారు నాయకులు రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు, కరిముల్లా, కువ్వారపు బాలాజీ, కొల్లూరి విజయ, గుత్తా అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో రజకులకు సీట్లు కేటాయించాలి



కడప కార్పొరేషన్, నవంబరు 11, ప్రభాతవార్త: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని జనాభా దామాషా ప్రకారం పార్లమెంటు, శాసనసభ స్థానాల్లో రజకులకు సీట్లు కేటాయించాలని ఏపీ రజక సంఘం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు తిప్పిరెడ్డిపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆ సంఘం కార్యాలయంలో పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈనెల 26వ తేదీన విజయవాడ జాతీయ రహదారిలో ఉన్న వీరనారి చిట్యాల ఐలమ్మ ప్రాంగణంలో రజక ఆత్మగౌరవ మహాసభ జరుగుతుందని వెల్లడించారు. ఈ మహాసభను జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. రజకులకు రక్షణ చట్టం తక్షణమే అమలు చేయాలని జగన్ సర్కార్‌ను డిమాండ్ చేశారు. రజకుల వృత్తుల చెరువుపై లీజు రద్దు చేసి పూర్తి యాజమాన్య హక్కులు రజకులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ఉన్న నామినేటెడ్ పోస్టుల్లో రజకులకు అవకాశం కల్పించాలని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రజక సంఘాల ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు ఒ.కేశవులు, ప్రధాన కార్యదర్శి ఒ.రాంప్రసాద్, సంఘం నేతలు ఎ.లక్ష్మయ్య, సి.వెంకటరమణ,సి.రమేష్, డి.సుబ్బరాయుడు, ఎం.మస్తాన్, సి.కొండయ్య, జి.పుల్లయ్య, సి.రమణ, సి.వెంకటేష్, పండు, సుబ్బరాయుడు పాల్గొన్నారు

# అందరికోసం మేకపాటి విక్రమ్



**ఆత్మకూరు, నవంబర్11, ప్రభాతవార్త :** కుటుంబంలో జరిగిన విషాదం .. పెద్ద దిక్కును కోల్పోయిన నియోజకవర్గం..... 50ఏళ్ళ రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్నా రాజకీయానికి కొత్త, కానీ తండ్రి అండదండలు, దివంగతుడైన సోదరుడి ఆశయ సాధనతో ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకు ఆత్మ కూరు నియోజకవర్గ శాసనసభ్యుడయ్యారు మేకపాటి విక్రమ్‌రెడ్డి. తొలినాళ్ళలో నేను రాజకీయాలకు కొత్త, మీరు నేర్పిస్తే నేర్చుకుంటా అంటూ తండ్రితో కలసి సీనియర్ నాయకులతో కలసి అడుగులువేసి 16 నెలల కాలంలోనే పరిపూర్ణ రాజకీయ నాయకుడిగా రెండు లక్షల మందికి ప్రజాప్రతినిధిగా అందరికి ఆదర్శంగానిలిచేలా పాలన సాగిస్తూ ముందుకు సాగుతు న్నారు. మద్రాస్ ఐఐటిలో ఉన్నత విద్యా భ్యాసం చేసిన ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రజా ప్రతినిధిగాచేసిన సంస్కరణలు అనేకం. అందరి సమన్వయంతో ప్రణాళికాబద్ధమూన పనితీరుతో నియోజకవర్గంలో ఉన్న సమయంలో ఉన్న సమస్యలు , అభివృద్ధి గురించి పూర్తిగా అవగాహన చేసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఒక అవకాశంగా తీసు కున్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి సచివాలయ పరిధిలో సమస్యల పరి ష్కారానికి ఒక పుస్తకాన్ని ఏర్పాటు చేసి వాటిని పరిష్కరించేలా చొరవ చూపడంతో వేల సంఖ్యలో సమస్యలు పరిష్కారమయ్యాయి. ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్‌తో కలసి అనేకదపాలుగా సమీక్షలు నిర్వహించి దశాబ్దాలుగా పేరుకుపోయిన రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. దీంతోపాటు నియోజకవర్గానికి చెందిన బయట ప్రాంతాల్లో ఉండి తమ గ్రామాలకు మంచి చేయాలనే అనుకునే వారందరిని ఒకతాటిపైకి తెచ్చి అభివృద్ధి చేయాలనే ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరం ఏర్పాటు చేశారు. తమ కుటుంబం నుంచే తొలిసారిగా 10 కోట్లు అందజేశారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం దగ్గర నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలను ఈ ఎడిఎఫ్‌ద్వారి నిర్వహించారు. ఇలా సంక్షేమ కార్యక్రమాల వైపు దృష్టిసారిస్తూనే నియోజకవర్గానికి అవసరమైన నిధులు, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్‌న్‌రెడ్డిని పలుమార్లు కలిసి విన్నవిం చడంతో ఆత్మకూరులో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు కావడం విశేషం. అంతేకాక నియోజకవర్గానికి అవస రమైన అభివృద్ధి పనుల కోసం అనేక ప్రతిపాదనలు కేంద్ర, రాష్ట్రమంత్రుల దృ ష్టికి తీసుకెళ్ళారు. సంక్షేమ అభివృద్ధి పను లపై దృష్టిసారిస్తూనే వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో మరింత బ లోపేతం చేసేందుకు పంచాయతీ నాయ కులతో కలసి అల్పాహారం, భోజన సమా వేశాలు నిర్వహించడం ప్రారంభించారు. ఆయా పంచాయతీల్లోని ప్రజా ప్రతిని ధు లు , ముఖ్య నాయకులతో తమ నివా సంలో బ్రేక్‌ఫాస్ట్, లంచ్ ఏర్పాట్లు చేస్తూ అన్ని విషయాల గురించి చర్చించి సమ న్వయ లోపం లేకుండా చేసి రగామాభి వృద్ధితో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వ హణను పటిష్టం చేశారు. నియోజక వర్గానికి ప్రజా ప్రతినిధిగా నూరుశాతం తన కార్యాచరణ ప్రణాళికతో అందరి సమ న్వయంతో సమిష్టిగా ముందుకు సాగు తున్న మేకపాటి విక్రమ్ అందరికోసం తా ను, తన వాళ్ళే అందరూ అన్న చందంగా పాలనసాగిస్తు ముందుకు సాగుతున్నారు.

## జిల్లా కలెక్టర్ చొరవతో వసతి గృహాల్లో 10 వాటర్ ప్లాంట్‌లు



కోవూరు, నవంబరు11ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని జిల్లాలోని 10 బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ఆక్వాగార్డ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేలా చొరవ తీసుకున్నారని, ఇందుకు తమ విద్యార్థుల తరపున జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఎంపవర్‌మెంట్ అధికారి వై. వెంకటయ్య అన్నారు. కోవూరులోని బీసీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌ను శనివారం ఆయన పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన ఇటువంటి మంచి సదుపాయాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**ఉమ్మడి ఖాతా తప్పనిసరి** వెనుకబడిన తరగతుల వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న షెడ్యూల్ కులాల విద్యార్థులు కాకుండా మిగతా విద్యార్థులు ఈ నెల 28వ తేది లోగా జగనన్న విద్యా దీవెనకు సంబంధించి విద్యార్థి , తల్లి జాయింట్ అకౌంట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యార్థిగానీ,వారి తల్లికిగానీ ఖాతా కలిగి ఉంటే తప్ప ని సరిగా ఉమ్మడిఖాతా ఏర్పాటుచేసుకో వాలన్నారు. జాయింట్ అకౌంట్ పూర్తయిన తర్వాత సంబంధిత విద్యార్థులు సచివాలయంలో తమ ఖాతా వివరాలను తప్పనిసరిగా సమర్పించాలన్నారు. నవశకం లాగిన్‌లో బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. ఎస్సీ విద్యార్థులకు మాత్రం ఉమ్మడి ఖాతా అవసరం లేదన్నారు. అదేవిధంగా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా జాయింట్ ఖాతా తెంవాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ ఉమ్మడి ఖాతా తప్పనిసరిగా ఈ నెల 28వ తేది లోపు పూర్తికావడమే కాకుండా సంబంధిత సచివాలయంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారి నాగభూషణమ్మ, తదితరులు ఉన్నారు.

## పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం



మర్రిపాడు,నవంబర్11,ప్రభాతవార్త : మర్రిపాడు మండలం పెగళ్ళపాడులో గ్రామస్తులు ఏర్పాటు చేస్తున్న పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం కావాలని గ్రామస్తులు వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డిని కలిశారు. స్పందించిన ఆయన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా పెగళ్ళపాడులో గ్రామంలోనిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామస్తుల సమక్షంలో ఆలయకమిటీ ఛైర్మెన్‌కు లక్ష రూపాయలు నగదును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న సాంప్రదాయాలను కాపాడుకోవాలని దీనికోసం తనవంతు కృషి చేయడంలో ఎప్పుడూ ముందుంటానన్నారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి స్వచ్ఛమైన మనసున్న మంచివాడన్నారు. ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం అందించమని కోరగా వెంటనే అందించాన్నారు. ఆలయకమిటీ సభ్యులు, నిర్వాహకులు దుగ్గిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, నవంబరు11ప్రభాతవార్త :** కోవూరులోని జి. నరసారెడ్డి సత్రంలో దీపావళి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను శనివారం కోవూరు సీఐ డి. వెంకటేశ్వరరావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. అదేవిధంగా అగ్నిమాపక నిరోధానికి సంబంధించి ఇసుక, నీళ్ల సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. దుకాణాల సముదాయాల ప్రాంతంలో ఎవరు కూడా సిగరెట్లు వెలిగించడం వంటివి చేయకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాల యాజమానులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం



కోవూరు, నవంబరు11ప్రభాతవార్త : కోవూరు లోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తమండలి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండిపల్లి భవన్‌లో ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి



రాయచోటి, నవంబరు 11, ప్రభాతవార్త: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖామాత్యులు దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా రాయచోటిలోని మండిపల్లి భవన్‌లో రాయచోటి తెదేపా నాయకులు మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మౌలానా అబుల్ కలాం సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 ఎన్నికల ముందు ముస్లిం మైనార్టీ, దళితుల వర్గాలను నమ్మించి గంపగుత్తుగా ఓట్లు దండుకొని అధికారం చేపట్టిన తరువాత ముస్లిం మైనార్టీ, దళిత వర్గాల సంక్షేమాన్ని గాలికొదిలి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ముస్లింలకు అధికారంలేని అలంకారప్రాయం పదవులిచ్చి యావత్తు ముస్లిం సమాజాన్ని నట్టేట ముంచారని, గత సంవత్సరం మైనార్టీ డేలో బహుమతులు ఇచ్చి వారికి మొన్నటి వరకు కూడా నగదు ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. మైనార్టీ డేని నిర్వహించే నైతిక బాధ్యత వైసీపీ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండిపల్లిరామ్ ప్రసాద్‌రెడ్డితో పాటు మైనార్టీ నాయకులు మస్తాన్, ఇమ్రాన్, మహ్మద్, షాహూల్, వెంకటరామిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో ఎనలేని కృషి చేసిన మహోన్నతుడు అబ్దుల్ కలాం ఆజాద్



**రాయచోటి, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశంలో విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం భారతదేశపు మొట్ట మొదటి విద్యాశాఖామంత్రి భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135 జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మరియు అధ్యాపకులు ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలాం సేవలను కొనియాడారు. డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్యం అనంతరం దేశానికి విద్యా రంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని ఆయన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజీ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా నూతన కమిటీ నియామకం



కడప కార్పొరేషన్, నవంబరు 11, ప్రభాతవార్త: భారతీయ జనతా యువ మోర్చా జిల్లా నూతన కమిటీ నియమించినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ వెల్లడించారు. ఆ మేరకు శనివారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓవీ సురేంద్ర, బి.వీరప్రతాప్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా బ్రహ్మానందరెడ్డి, దశరథ, ప్రవీణ్‌నాయుడు, రవితేజ, సెక్రటరీలుగా సురేంద్ర, ఓబులయ్య, వాజ్‌పేయి నాయుడు, పురుషోత్తం, నాగవిక్రాంత్, ట్రెజరర్‌గా శ్రీకాంత్ తదితరులను నియమించినట్లు వెల్లడించారు.

## రాయల్ కాపునాడు రాష్ట్రష ప్రధాన కార్యదర్శిగా తోట క్రిష్ణ





కడప కార్పొరేషన్, నవంబరు 11, ప్రభాతవార్త: రాయల్ కాపునాడు ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోట క్రిష్ణ కడప అసెంబ్లీ ఎనియోజకవర్గ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గంగుల వీరాంజనేయులు, రాష్ట్ర సలహాదారులు అమరప్పలు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తోట క్రిష్ణ, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయక కాపు కులస్థుల సమస్యలపై అవిరాల పోరాటం సాగిస్తామని, అలాగే సంఘాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమకు ఈ పదవులు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. కాపునాడు అభివృద్ధికి, విద్య, ఉద్యోగ, వ్యాపార, క్రీడా, ఆర్థిక సామాజిక, రాజకీయ రంగాలలో కాపులకు ప్రాధాన్యత కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. సమైక్య కాపు నినాదంతో అభివృద్ధికి పాటుపడతామన్నారు.

## వెంకటసుబ్బయ్యనాయుడును పరామర్శించిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**రాయచోటి, నవంబరు 11, ప్రభాతవార్త:** రాయచోటి పట్టనం చర్చీవీధిలో ఉండే నారాయణరెడ్డిగారిపల్లి మాజీ సర్పంచ్ వెంకట సుబ్బయ్య నాయుడును శనివారం రాయచోటి నియోజకవర్గం తెదేపా యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఆరోగ్యం సక్రమంగా లేక ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న వెంకట సుబ్బయ్య నాయుడును విషయం తెలుసుకొని రాంప్రసాద్‌రెడ్డి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులను అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచనలు, సలహాలు పాటించి ధైర్యంగా ఉండాలని రాంప్రసాద్‌రెడ్డి వెంట మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, తెదేపా నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయండి

**పోరుమామిళ్ల , నవంబర్11 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి అ ఫ్రిది, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, ఖాసింవల్లి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ వారోత్సవాలపై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పౌర గ్రంథాలయ శాఖ వారి ఆదేశాల మేరకు ఈ నెల 14 వతేదినుంచి 20వ తేది వరకు గ్రంథాలయవారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన , వక్తృత్వ , క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో లభ్యం కాని పలు రకాల పుస్తకాలు గ్రంథాలయంలో విద్యార్థులకోసం అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో గఫార్, పాఠకులు లక్ష్మీనారాయణ, రంగనాయకులు , ఆలీబాష తదితరులు పాల్గొన్నారు.

## పేకాట, అక్రమ మద్యం అమ్మకం కేసులో పలువురు అరెస్ట్

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 11 ప్రభాతవార్త :** రాఘవరాజపురం, గుండాలపల్లె, గాంధీనగర్ ప్రాంతాల్లో పేకాట, అక్రమ మద్యం అమ్మకాలు చేస్తున్న సందర్భంలో పలువురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పి, డిఎస్పి ఆదేశాల మేరకు ఈ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఎట్టకేలకు సంబంధిత నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఇటువంటి అక్రమాలపై ఎవరైనా పాల్పడితే తప్పక కఠినచర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఇటువంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడూరు పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాణాసంచా దుకాణదారులకు నిబంధనలు తప్పనిసరి

**బద్వేలు,నవంబర్11 ప్రభాతవార్త :** బాణాసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా నియమనిబంధనలను పాటించాలని అర్బన్ సీఐ యుగంధర్ పేర్కొన్నారు. ఆయన దుకాణదారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ బాణసంచా దుకాణాలను జనవాసాలు, విద్యాసంస్థలకు దూరంగా ఉంచాలని, పై వాటిలో విధులు నిర్వహించే వారికి తీసుకోవాల్సిచర్యలపై అవగాహన కల్పించారు. అలాగే దుకాణదారులు దుకాణాల మధ్య నిర్ధిష్ట దూరం పాటించాలన్నారు. ప్రతి దుకాణం వద్ద తగినంత ఇసుక, అగ్ని నిరోధక సిలిండర్లు, నీటితో పాటు మైనర్లను బాణాసంచా నిల్వచేసే కేంద్రాల వద్ద విక్రయ పనుల్లో వినియోగించరాదన్నారు. లైసెన్స్ కలిగిన వారు ఇతర దుకాణాదారులకు విక్రయించి ఏదైనా ప్రమాదం సంబవిస్తే లైసెన్స్‌కలిగిన వారే అందుకు బాధ్యత వహించాలన్నారు. అలాగే ప్రతి దుకాణదారుడు తమ లైసెన్స్‌ను దుకాణం వద్ద తప్పని సరిగా కనిపించ విధంగా ఉంచాలన్నారు. అనుమతి పొందిన దుకాణ దారులు, అధికారులు సూచించిన సమయాల్లో మాత్రమే విక్రయాలు జరపాలని తదితర సూచనలు ఇచ్చారు. అలాగే చిన్న పిల్లలతో టపాసులు కాల్పించే సమయంలో తల్లిదండ్రు తప్పక అందుబాటులో ఉండాలన్నారు.

## దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీక దీపావళి

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 11 ప్రభాతవార్త :** దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీకగా ప్రజలు దీపావళి పండుగను విజయవంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలందరూ సుఖశాంతులతో దీపావళి పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఏపర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## అక్రిటేటెడ్ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయం



**చిట్వేలి, నవంబరు 11 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అక్రిటేటెడ్ జర్నలిస్టులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ తెలపడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సవరణ చట్టం అడ్వైజరి బోర్డుమెంబర్ మలిశెట్టి వెంకటరమణ తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత మళ్లీ జర్నలిస్టులకు గృహవసతి గురించి ఆలోచించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. పాదయాత్ర సందర్భంగా చాలాచోట్ల జర్నలిస్టులు జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించిన నేపథ్యంలో ఆయన తన పార్టీ ఎన్నికల ప్రణాళికలో పొందుపరిన హామీని నెరవేర్చారన్నారు. వేలాది మంది జర్నలిస్టులు కుటుంబాలకు లబ్ది చేకూర్చేవిధంగా రాష్ట్ర క్యాబినెట్‌లో మంచి నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆయన క్యాబినెట్ సహచర్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో చేరేవిధంగా ప్రతిఒక్క జర్నలిస్టు కృషి చేసి ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా సహకరిస్తారని నేను ఆశిస్తున్నానని మలిశెట్టి తెలియజేశారు.

## రాజంపేటలో జనసేన నేత మలిశెట్టి విస్తృత ప్రచారం

**రాజంపేట అర్బన్, నవంబరు 11 ప్రభాతవార్త :** రాజంపేట పట్టణంలో జనసేన అసెంబ్లి ఇన్‌చార్జి మలిశెట్టి వెంకటరమణ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. జిఎంసి క్లబ్ ఏరియా, రెడ్డివారివీధి, ఆకులవీధి, బండ్రాళ్లవీధి, కొలిమివీధుల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జనసేన మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నాయకత్వం ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి ఎంతో అవసరమని ఓటర్లకు వివరించారు. పవన్‌కళ్యాణ్‌ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాటాల రామయ్య, భాస్కరపంతులు, కత్తి సుబ్బరాయుడు, పోలిశెట్టి శ్రీనివాసులు, కొత్తూరు వీరయ్యఆచారి, గోపి, నారా కిషోర్, శిరీషా, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## అనీల్‌కుమార్‌యాదవ్ నోరు అదుపులో పెట్టుకో



**కురబలకోట, నవంబర్ 11 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ సిపి ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనీల్‌కుమార్‌యాదవ్ నోరు అదుపులో పెట్టుకోవాలని టిడిపి రాజంపేట బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అన్నారు. శనివారం ఆయన అంగళ్ళులోని టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ మొలకలచెరువులో జరిగిన సాధికారక బస్సుయాత్ర బహిరంగ సభలో అనీల్‌కుమార్ యాదవ్ బిసిలను తొక్కుకొంటూ పోతాం అంటూ మాట్లాడడం సభబు కాదన్నారు. పెద్దిరెడ్డి అడ్డా అంటున్నావ్ అదే అడ్డా ఈ సారి కూలడం ఖాయమన్నారు. తంబళ్ళపల్లెకు టిడిపి బిసిలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిందన్నారు. ఈ సారి వైఎస్ఆర్ సిపి తరపున బిసిలకు తంబళ్ళపల్లెకు టికెట్టు ఇచ్చే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. ఈ సారి జరగే ఎన్నికల్లో మిమ్మలను తొక్కేయడం ఖాయమని అన్నారు.

## అభివృద్ధి అంతా ఒక్క పులివెందులకేనా..!



**జమ్మలమడుగు, నవంబరు 11, ప్రభాతవార్త:** కడప జిల్లాలో పది నియోజకవర్గాలుంటే అభివృద్ధి పనులు మాత్రం కేవలం సీఎం సొంత నయోజకవర్గం పులివెందులలోనే జరుగుతున్నాయి. ముఖ్యంగా మెడకల్ కాలేజీ, శిల్పారామాలు, హార్టికల్చరల్ హబ్, పశు పరిశోధన శాల వంటి అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా కేవలం ఒక్క పులివెందులలో మాత్రమే జరుగుతున్నాయి తప్ప రాష్ట్రంలో ఏ ఎనియోజకవర్గానికి కూడా సీఎం జగన్ దమ్మిడి రూపాయి కూడా కేటాయించడం లేదని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి సమానంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దులయ్య, బాలస్వామి, నాగరాజు, భాస్కర్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్లో నిర్మాణాలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

### - ఎత్తుగా వెడల్పుగా నిర్మాణంతో ప్రమాదాలు



**కడప వైద్యవిభాగం, నవంబరు 11, ప్రభాతవార్త:** కడప నగరంలో సర్కిళ్లో సుందరీకరణ రోడ్ల విస్తరణ జోరుగా జరుగుతోంది. అయితే చౌరస్తాలలో డిజైన్ చేసిన సర్కిల్లో నిర్మాణాలు చాలా వెడల్పుగా ఎత్తుగా ఉన్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు, అదే



విధంగా సైడు నుంచి వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజలు కడప నగర ప్రజలు సుందరీకరణను అభివృద్ధిని కాదనటం, వ్యతిరేకించడం లేదని ఆ ప్రదేశాల్లో రోడ్లు మరీ ఇరుకుగా ఉన్నాయి. ఇటు, అటు వచ్చే వాహనాలను గుర్తించలేకపోతున్నారు. నగరంలో ప్రధానంగా గోకుల్ సర్కిల్, కృష్ణా సర్కిల్ నుంచి గోకుల్ లాడ్జీ వైపు ఎడమ వైపు తిరిగే ప్రాంతం మరీ ఇరుకుగా ఉంది. అదే విధంగా అన్ని సర్కిళ్ల పరిస్థితి ఇదే విధంగా ఉండడం గమనార్హం. నగర ప్రజలందరూ ఎన్ని ఇబ్బందులున్నా అసంపూర్తిగా నిర్మాణాలున్నా చక్కగా సహకరిస్తున్నారు. అయితే వారి ఇబ్బందులను గమనించి వారి సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం కార్పొరేషన్ అధికారులకు ఎంతైనా ఉంది. వాహనదారులకు తీవ్ర అసౌకర్యంకృష్ణా సర్కిల్ నుంచి గోకుల్ లాడ్జీ వెళ్లే మార్గంలో కాలువలు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోకుల్ లాడ్జీ వైపు ఎడమ వైపు తిరిగే ప్రాంతం మరీ ఇరుకుగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. సమగ్రమైన మార్పులు చేస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుంది.

## మునగా శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు



**కడప వైద్యవిభాగం, నవంబరు 11, ప్రభాతవార్త:** నగరంలోని 11వ డివిజన్ మృత్యుంజయకుంటలో తెదేపా నాయకులు చాన్‌బాషా ఆహ్వానం మేరకు గార్మీ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక ముస్లిం మైనార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, కడప మైనార్టీ నగర అధ్యక్షుడు ఇమ్రాన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, ఐటీడీపీ నగర అధ్యక్షులు డా.వరప్రసాద్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, స్థానిక ముస్లిం నేతలు గోస్పాల్, ఇస్మాయిల్, మొహమ్మద్, అబ్బ, హుసేన్, లాదమ్, ఆరీఫ్, అహ్మద్, షబ్బీర్, తరుణ్, గౌస్‌బాషా, మొహ్మద్, ఇలియాజ్, నబీ రసూల్, అహ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి



**కడప వైద్యవిభాగం, నవంబరు 11, ప్రభాతవార్త:** స్వతంత్ర్య సమరయోధుడు భారతదేశ తొలి విద్యాశాఖామంత్రిగా సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను మరవకూడదని తెదేపా కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు అన్నారు. శనివారం కోఆపరేటివ్ కాలనీలోని తన కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ముస్లింలకు ఎంతో పవిత్ర స్థలమైన మక్కా నందు ఆయన జన్మించడం ఎంతో గర్వకారణమన్నారు. మన భారతదేశానికి విద్యాశాఖామంత్రిగా తన సేవలందించినందుకు ఆయన జయంతి సందర్భంగా విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆసరాలి అబ్దుల్ రాయల్ కరీముల్లా, సిటీ టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, అడ్వకేట్ ఎల్ శివ శంకర్‌రెడ్డి, సిటీ యువజన అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రహిమాన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.


## టపాసుల విక్రయ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

**జమ్మలమడుగు, నవంబరు 11, ప్రభాతవార్త:** పట్టణంలో స్థానిక బాలికల జూనియర్ కాలేజీ ఎదురుగా విక్రయిస్తున్న టపాసుల కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు పిల్లల కోసం టపాసులు కొందామని విక్రయ కేంద్రాలకు వస్తే ధరలు ఆకాశాన్ని అంటే విధంగా మండిపోతున్నాయన్నారు. ఈ సంవత్సరం ధరలు విపరీతంగా పెంచారన్నారు. కావునా తక్షణమే సంబంధిత అధికారులు టపాసుల విక్రయ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఈ నెల 14 నుండి గ్రంధాలయ వారోత్సవాలు

**గాలివీడు, నవంబర్ 10(ప్రభాతవార్త):** నవంబర్ 14వ తేదీ నుడి 20వ తేదీల వరకు గాలివీడు శాఖ గ్రంధాలయం నందు 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ రామచంద్రనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీన నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారోత్సవాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన, 16వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 17వ తేదీన డ్రాయింగ్ , 18వ తేదీన ముగ్గుల పోటీలు, చివరి రోజున విద్యార్థులకు బహుమతుల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 14 నుంచి గ్రంధాలయ వారోత్సవాలు



**చిన్నమండెం, నవంబర్ 11(ప్రభాతవార్త):** చిన్నమండెం గ్రంధాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీల వరకు జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంధాలయ పాలకుడు ఎం.ఆంజనేయరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వివిధ పోటీలు నిర్వహించి 20న విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు విద్యార్థులు గ్రంధాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



**కలికిరి, నవంబరు 11, ప్రభాతవార్త:** కలికిరి పట్టణం శ్రీనివాస కళాశాలలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకుడు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర్య భారతదేశం యొక్క మొదటి విద్యా శాఖామంత్రి మౌలానా జన్మదినాన్ని పురస్కరించుకొని భారతదేశంలో జాతీయ విద్యా దినోత్సవం వార్షికంగా నిర్వహించబడుతుంది. భారతదేశ జాతీయ విద్యా దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 11న జరుపుకుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ 11 సెప్టెంబరు 2008న ప్రకటించింది. భారతదేశంలో విద్యారంగానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకోవడం ద్వారా భారతదేశపు ఈ గొప్ప కుమారుడి పుట్టిన రోజును స్మరించుకోవాలని మంత్రిత్వశాఖ నిర్ణయించిందది. 2008 నుంచి ప్రతి సంవత్సరం నవంబరు 11న సెలవు దినంగా ప్రకటించి జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారు. దేశంలోని అన్ని విద్యా సంస్థలు సెమినార్‌లు, సింపోజియా, వ్యాసరచన, వకృత్వ పోటీలు, వర్కుషాప్‌లు మరియు ర్యాలీలతో బ్యానర్ కార్డులు మరియు అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యత మరియు విద్య యొక్క అన్ని అంశాల పట్ల దేశం యొక్క నిబద్ధతపై నినాదాలతో రోజును సూచిస్తాయి. స్వతంత్ర భారతదేశంలో విద్యా వ్యవస్థకు పునాదులు వేయడంతో మరియు ఈ రంగంలో దేశం యొక్క ప్రసఉత్త పనితీరును మూల్యాంకనం చేయడం మరియు మెరుగుపరచడంలో ఆజాద్ అందించిన సహకారాన్ని గుర్తు చేసుకోవడానికి జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కాదర్‌బాషా, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభకు తరలివెళ్లిన ఎంఎస్‌పీ నాయకులు



**జమ్మలమడుగు, నవంబరు 11, ప్రభాతవార్త:** విశ్వరూప మహాసభకు ఎస్‌ఎంపీ రాష్ట్ర నాయకులు జంగాల మునిస్వామి మాదిగ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులో జరిగే సభకు జమ్మలమడుగు నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జంగాల మునిస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ప్రధాన మంత్రి మోదీ హాజరు అవుతున్నందున మాదిగ, మాదిగ ఉప కులాలు కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు పాపోడు, రాజశేఖర్, రాముడు, మైలవరం మండలం ఎంఎస్‌పీ అధ్యక్షులు రాముడు, ముద్దనూరు హరికృష్ణ, పెద్దముడియం ఎంఆర్‌పీఎస్ నరసింహ, ఉపాధ్యక్షులు చంద్రుడు, రామచంద్ర, రాజు, బుజ్జి, జమ్మలమడుగు ఎస్సీ కాలనీ యువకులు చెవిటి ఓబులేసు, చిన్నబాబు, పెద్దయ్య, రాంబాబు, నాగరాజు, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసులు పునరుద్దరించాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి



**జమ్మలమడుగు, నవంబరు 11, ప్రభాతవార్త:** జమ్మలమడుగు నుంచి ఇతర ప్రాంతాలకు గతంలో కరోనా ముందు బస్సు సర్వీసులు పులివెందుల, చాగలమర్రి, శ్రీశైలం వంటి ప్రాంతాలకు ఉండేవని కరోనా తరువాత జమ్మలమడుగు ఆర్టీసీ డపో వారు సర్వీసులను ఇతర కారణాల చేత రద్దు చేశారు. కానీ వాటిని తిరిగి పునరుద్దరించాలని కోరుతూ జమ్మలమడుగు డిపో మేనేజర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గండికోట చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్‌లు వినతిపత్రం సమర్పించారు. గతంలో ఈ బస్సులతో ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేదని కావునా సర్వీసులు పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాముల బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం



**గాలివీడు, నవంబర్ 11(ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్దే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని వైకాపా మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మెయిన్ రోడ్డు నుంచి శెట్టివారిపల్లె వరకు శనివారం సీసీ రోడ్డు పనులను యదుభూషణ్‌రెడ్డి, స్థానిక వైకాపా నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్లు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. నియోజకవర్గ ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి సహాయ సహకారంతో గ్రామాల అభివృద్దే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్డు నిర్మాణం చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌మొహిద్దీన్, ఉపసర్పంచ్ వెంకటరత్నం, సచివాలయ కన్వీనర్ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గంగాధర్‌నాయుడు, వైకాపా నాయకులు సుధాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, నాగభూషణనాయుడు, సూరి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన రాముడు



**చిన్నమండెం, నవంబర్ 11(ప్రభాతవార్త):** చిన్నమండెం పట్టణం బస్టాండు దగ్గర నివసిస్తున్న పచ్చి మిరపకాయల షేక్.రెడ్డిబాషా ప్రమాదవశాత్తా రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కార్యకర్త ఇంటికి వెళ్లి రామర్శించి ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

## నిరాశ్రయుల వసతిగృహానికి నిత్యావసర సరుకులు పంపిణీ

**బద్వేలుఅర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త :** పట్టణంలోని నిరాశ్రయుల వసతిగృహంలో అనాథవృద్ధులకు గుత్తికి చెందిన రిటైర్డ్ డిప్యూటి సివిల్‌సర్జన్ డాక్టర్ శివప్రసాద్ సతీమణి ఉమారాణిల పెళ్లిరోజు సందర్భంగా ఆశ్రమానికి పండ్లు, రకాల స్వీట్లు, వితరణగా అందజేశారు. అనంతరం రిటైర్డ్ డిప్యూటి సివిల్ సర్జన్ డాక్టర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు ఆశ్రమంలో ఆసరా కల్పించి వారికి అవసరమైన అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా వారి ఆరోగ్యంపై కూడాదృష్టిపెట్టి వృద్ధుల బాగోగులు చూసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఆశ్రమంలో ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. ఆరోగ్య సమస్యలు సంబవించినపుడు నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం వృద్ధుల బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు వృద్దులు ఆశ్రమ నిర్వాహకులు వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట సురేష్ బాబు, జయప్రదాదేవి, సాయిశరణ్, రామక్రిష్ణ సృజన్, లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దీపాళి పండుగ ప్రజల జీవితాలలో వెలుగు నింపాలి

**బద్వేలుఅర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త :** దీపావళి పండుగ ప్రజల జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్‌లు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి అంటేనే చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానం జ్ఞానం , దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి అన్నారు. ప్రజలందరికీ సకల శుబాలు , విజయాలు కలగాలని ప్రజల జీవితాలలో శోభాయమానంగా వెలుగులు నిండాలని నియోజకవర్గ ప్రజలందరికీ , నాయకులకు, ప్రభుత్వ సిబ్బందికి ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు

## యంగ్ ఇండియా ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ఆపరేషన్



**పెద్దతిప్పసముద్రం, నవంబరు 11, ప్రభాతవార్త:** కర్ణాట క బాగేపల్లి తాలూకా కదిరిన్నగారిపల్లి శకుంతలమ్మ(75) వరికోసు వ్యాధితో బాధపడుతున్న ఆమెకు కదిరిన్న గారిపల్లి మంజునాథ్ అనే వ్యక్తి ద్వారా యంగ్ ఇండి యా సేవా ఫౌండేషన్‌ను సంప్రదించారు. వెంటనే ఎం వీజే హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి ఆపరేషన్ యంగ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ ఉచితంగా ఆమెకు ఆపరేషన్ చేయించినట్లు వారు తెలిపారు. దాదాపు ఆమెకు ఆపరేషన్‌కు సంబంధించి దాదాపు రూ.80వేలు అవుతుందని వారు చేసిన సహాయానికి ఆమె కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## దీపావళి టపాసుల అమ్మకాలపై తగు జాగ్రత్తలు తీసుకోండి



**తంబళ్లపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని దీపావళి టపాసులకు అమ్మకపు దుకాణదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ములకలచెరువు ఇన్‌ఛార్జి ఫైర్ ఇన్‌స్పెక్టర్ శివయ్య హెచ్చరించారు. శనివారం ఆయన తంబళ్లపల్లెలోని టపాసుల అమ్మకాల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టపాసుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టపాసుల దుకాణాల వద్ద ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉంచి ఇసుక బకెట్లు దుకాణం సమీపాల్లో ఉంచాలని ఆదేశించినట్లు చెప్పారు. దుకాణాల సమీపంలో దూమపానం నిషేధించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు దుకాణాదారులను హెచ్చరించినట్లు చెప్పారు. ఆయన వెంట ములకలచెరువు ఫైర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు లేని నడింపల్లికి ఎమ్మెల్యే కృషితో తారు రోడ్డు..

**తంబళ్లపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలం ఎద్దులవారిపల్లె పంచాయతీ నడిపంపిల్లి ఓ మూరుమూల గ్రామం ఈ గ్రామానికి దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం లేక స్థానిక రైతులు, ప్రజలు తంబళ్లపల్లె ప్రధాన రహదారికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ములకల చెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని సురేంద్ర, ఎంపీటీసీ కరీముల్లా, సర్పంచ్ శ్రీరాములు గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే యుద్ధప్రాతిపదికన నడింపల్లికి తారురోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు శరవేగంగా నడింపల్లికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు కావడంతో నడింపల్లె గ్రామస్థులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, ములకలచెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని సురేంద్ర, ఎంపీటీసీ కరీముల్లా, సర్పంచ్ శ్రీరాములుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంతానలక్ష్మీ గౌరీ మాతకు ప్రత్యేక పూజలు



**తంబళ్లపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:** తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండపై వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయానికి సమీపంలోని స్వామి వారి దేవేరి సంతానలక్ష్మీ గౌరీ మాత ఆలయంలో శనివారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం పరిధిలోని వందలాదిగా మహిళలు సంతాన ప్రాప్తి కోసం ఉపవాసదీక్షతో గౌరీ మాతకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూప దీప నైవేద్యాలు సమర్పించి అమ్మవారి ఎదుట సాష్టాంగ ప్రమాణం చేసి ముడుపులు కట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేఖర్ మహిళలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గొప్ప దార్శనీకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

**రాయచోటి, నవంబర్11, ప్రభాతవార్త :** జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్టీయు జిల్లా మౌళానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి అంకం శివారెడ్డి మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం గొప్ప విద్యావేత్త, పత్రికా సంపాదకుడు,విద్యాశాఖా మంత్రిగా, సంఘ సంస్కర్తగా స్వాతంత్ర్య సమర యోదుడుగా దేశానికే గర్వ కారణం అన్నారు, నేటి తరం రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమమంలో ఎస్టీయు నాయకులు పాల్గొన్నారు.

## స్కిల్ కాలేజ్‌లతోనే నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి




**కురబలకోట, నవంబర్ 11 ప్రభాతవార్త :** స్కిల్స్ కాలేజ్‌లతోనే నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి లభిస్తుందని ఏపి స్కిల్స్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ ఛైర్మెన్ కొండూరు అజయ్‌రెడ్డి అన్నారు. భారత్ ఒకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో నడుస్తున్న ఏపి స్కిల్స్ కాలేజీని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా అజయ్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు నైపుణ్యాభివృద్ది సాధించేందుకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారత్ ఎడ్యుకేషనల్ సొసైటి ఛైర్మెన్ ఎన్‌వి.రమణారెడ్డి మాట్లాడుతూ ఈ సెంటర్‌లో శిక్షణ పొందే యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు గ్యారింటీగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంటు పాల్‌టెక్నికల్ ప్రిన్సిపాల్ సుధాకర్ నిరుద్యోగ యువతలకు సాఫ్ట్‌స్కిల్స్ పై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జేడిఎం వేణుమాధవ్, అన్నమయ్య జిల్లా డిఎస్‌డిఓ హరిక్రిష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వం



**కడప వైద్యవిభాగం, నవంబరు 11, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని టీడీపీ నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మన్‌మోహన్‌రెడ్డిలు విమర్శించారు. శనివారం 41వ డివిజన్ రవీంద్రనగర్‌లో బాబు భరోసా భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలు పంచుతూ చంద్రబాబు చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో జన్మభూమి కార్యక్రమంలో అన్ని వీధులకు సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత బాబుకే దక్కుతుందని తెలిపారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చెత్త పన్నులతో సహా అన్ని రకాల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికారప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, నాయకులు ఓబుల్‌రెడ్డి, జయరామిరెడ్డి, మేకల వెంకటేష్ యాదవ్, మురళీ యాదవ్, నభీకోట శ్రీనివాసులు, మామిళ్ల శివ, రామసుబ్బారెడ్డి, వీరభద్రయ్య, వెంకటరెడ్డి, చెన్నారెడ్డి, జనసేన నాయకులు గౌస్‌బాషా, సలీం, టీడీపీ మహిళా నాయకులు చిప్పగిరి మీనాక్షి, నిర్మల, ఉమాదేవి, మల్లేశ్వరి, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 36వ డివిజన్‌లో బాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ



**కడప వైద్యవిభాగం, నవంబరు 11, ప్రభాతవార్త:** కడప నగరంలోని 36వ డివిజన్‌లో శనివారం సాయంత్రం ఇంటర్నేషనల్ ఫంక్షన్ మాలులో టీడీపీలోకి పలువురు చేరికలు జరిగాయి. అనంతరం బాబుతో నేను కరపత్రాలు పంచుతూ బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డిలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు




కడప కార్పొరేషన్, నవంబరు 11, ప్రభాతవార్త: దీపావళి అంటేనే కాంతి, వెలుగు, చీకటిపై వెలుగు చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ అని నారాయణ రెసిడెన్షియల్ పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రామకిశోర్‌రెడ్డి, ఏవో రెడ్డయ్యరెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక కృష్ణాపురంలోని నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో దీపావళి పండగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు దీపాలు వెలిగించారు. బాణాసంచా కాల్చారు. మిఠాయిలు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ దీపావళి విద్యార్థినీ విద్యార్థులకు సకల శుభాలు, విజయాలు కలగాలని జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరికి దీపావళి శుభాకాంక్షలు



పీలేరు, నవంబరు 11 ప్రభాతవార్తః చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నరకాసుర సంహారం జరిగిన పుణ్య ఘడియలను స్మరించుకుంటూ జరుపుకునే పండుగ దీపావళిఅని, దీపావళి పండుగను పురస్కరించుకుని తెలుగు రాష్ట్ర ప్రజలకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చీకట్లను పారద్రోలి జీవితంలో వెలుగులు నింపే దీపావళి నాడు ప్రజలందరి జీవితాలు ప్రకాశించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం- మౌలానా ఆజాద్ జయంతి



**పీలేరు, నవంబరు 11 ప్రభాతవార్తః** కలికిరి పట్టణంలోని శ్రీనివాస కళాశాల లో వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు మలతోటి నరేష్‌ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం నిర్వహించారు.
ఈసందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశం యొక్క మొదటి విద్యామంత్రి మౌలానా జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశంలో జాతీయ విద్యాదినోత్సవం వార్షికంగా నిర్వహించబడుతుంది. భారతదేశ జాతీయవిద్యాదినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 11న జరుపుకుంటారు. మౌలాని అబ్దుల్ కలాం ఆజాద్ మానవ వనరుల అభివద్ది మంత్రిత్వశాఖ 11 సెప్టెంబరు 2008న ప్రకటించింది. భారతదేశంలో విద్యా రంగానికి ఆయన చేసిన కషినిగుర్తుచేసుకోవడం ద్వారా భారతదేశపు ఈగొప్ప కుమారుడి పుట్టిన రోజును స్మరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఖాదర్‌బాషా, అధ్యాపకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్పంచి జీనత్‌షఫీకి ఘనంగా సన్మానం



**పీలేరు, నవంబరు 11 ప్రభాతవార్తః** పీలేరులోని 20 మసీదుల ముస్లీం పెద్దలు , హాజరతులు , ముతవల్లీలు ఘనంగా సన్మానించడం జరిగింది. శనివారం వారు మాట్లాడుతూ పీలేరులో సర్పంచిగా 60 సంవత్సరాల తరువాత తొలి మహిళా మన షేక్ జీనత్ షఫీని నియమించినందుకు గౌరవనీయులైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, లోకసభ ప్యానల్ స్పీకర్ , రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిగారికి ముస్లీం పెద్దలు, ముతవల్లీలు కతజ్ఞతలు తెలిపారు.

## 25వ విజయోత్సవ మహాసభను విజయవంతం చేయండి



**వాల్మీకిపురం, నవంబరు 11 ప్రభాతవార్తః** మాలమహానాడు 25వ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని మాలమహానాడు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శివయ్య దళితులకుపిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా ఏర్పాటుచేసిన మాలమహానాడు సమావేశంలో మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆసంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూఈనెల 19వ తేదీ ఆదివారం మదనపల్లె సీఎస్ఐ ఫంక్షన్‌హాలు మహానాడు 25వ విజయోత్సవ మహాసభ ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసభకు పట్టణ మండల గ్రామస్థాయిల నుంచి పెద్ద సంఖ్యలో దళితులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి వీరభద్రయ్య జిల్లా కార్యదర్శులు సుదాకర్, శ్రీనివాసులు, నాగన్న, దిలీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా అవార్డును అందుకున్న సందానిబాషా



వాల్మీకిపురం, నవంబరు 11 ప్రభాతవార్తః పట్టణానికి చెందిన సంధానిబాషా సాఫ్టువేర్ ఇంజినీర్‌గా పనిచేస్తూ స్థానిక హజరత్ ఖాజాపీర్ మస్తాన్‌వలి దర్గా అధ్యక్షులుగా ఉంటూ వాల్మీకిపురంలోని క్వాజా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీని స్థాపించి ఉర్దూ బాషాభివద్దికి విశేష కషిచేస్తున్నారు. ఈకషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారతదేశ తొలి విద్యామంత్రి స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని శనివారం విజయవాడలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై డిప్యూటీ సీఎం అంజాద్ బాషా చేతులు మీదుగా ఉత్తమసేవా అవార్డును సంధానిబాషాకు అందజేశారు. ఈసందర్భంగా సంధానిబాషా మాట్లాడుతూ ఉర్దూబాషాభివద్దితో పాటు సేవా కార్యక్రమాలను మరింత విస్తతం చేస్తామన్నారు. ఈఅవార్డు తనకు రావడానికి కషిచేసిన ఎంపీ మిథున్‌రెడ్డి , ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మైనారిటీ కమిషన్ ఛైర్మన్ ఇక్బాల్ అహ్మద్‌లకు ఆయన కతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటమి భయంతోనే టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు



**బి.కొత్తకోట, నవంబర్ 11 ప్రభాతవార్త :** తంబళ్ళపల్లె నియోజకవర్గాన్ని దోచుకోవడానికి వైసిపి ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి వచ్చారని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇసుక, మట్టి, కొండలను అక్రమ మైనింగ్‌పేరుతో భూములు దోచుకొని దాచుకొన్నారని మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ ఆరోపించారు. శనివారం మండలంలోని బడికాయలపల్లెలో బాబుషూరిటీ-భవిష్యత్తు గ్యారింటి అన్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న శంకర్‌యాదవ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని అటకెక్కించి వనరులను దోచుకొంటున్నారని పిటిఎం మండలంలోని పాపాఘ్ని నదిలో ఇసుక, మైనింగ్ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. వీరి అక్రమాలు బయట పడుతాయోనని ప్రాజెక్టుల పరిశీలనకు వచ్చిన చంద్రబాబు నాయునిపై వైకాపా కార్యకర్తలు రాళ్ళదాడి చేయించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనే 307కేసులు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాలని కోరారు. టిడిపి ప్రవేశపెట్టిన మెన్‌పేస్టు స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి కుటుంబానికి మూడు ఉచిత సిలిండర్లు, ఉచిత నీటి కుళాయిలు, పేద ప్రజల అభివృద్ధి టిడిపి అజెండా అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను ఇంటికి పంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారనాయణస్వామిరెడ్డి, బంగారు వెంకటరమణ, ఎండి.మస్తాన్, కనకంటి ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, సుకుమార్, సిద్దప్ప నాయుడు, దేరంగుల నారాయణ, సమీవుల్లా, మొటుకు శివ, సుదర్శన్‌రెడ్డి, బీరంగి గోపి, దేవరింటి కుమార్, మండల తెలుగుయువత అధ్యక్షులు గట్టు అంజి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘన సన్మానం చేసిన ఆల్ మేవా



రాయచోటి రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త: మౌలానా ఆజాద్ జయంతిని పురస్కరించుకొని మైనార్టీ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆల్ మేవా అన్నమయ్య జిల్లా శాఖ ఈ సందర్భంగా పలు శాఖలో సేవలందించిన వారికి వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతల్లో నజీర్‌ఖాన్ (రిటైర్డ్ లెక్చరర్, డైట్), నవాబ్ అలీ ఖాన్ (విశ్రాంతి ఉపాధ్యాయుడు), ఇంతియాజ్ (జూనియర్ అసిస్టెంట్), జాబీర్ క్రిష్ జరియా ఫౌండేషన్, ఎస్.హబీబ్ (డీపీవో సీసీ), అష్రఫ్ ఆలీ (పంచాయతీ సెక్రటరీ) మహబూబ్ బాషా (మానవతా సేవా సమితి) ఇసాక్ (ఐకే స్కూలు), నజీర్ బాషా, హాఫీస్ సర్దార్, కె.హబీబుల్లాఖఖాన్‌లు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన జీవితాన్ని దేశ సేవ కోసం మరియు విద్య ఉన్నతి కోసం త్యాగం చేశారని ఆయన సేవలను కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మహమ్మద్ అలీ ఆజాద్, ఇలియాస్, జకరియా, గఫార్, మునవర్, మహ్మద్ హాసీం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిబాతుర్ రెహమాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆల్ మేవా మంరియు ఉపాధ్యాయులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్‌బాబు



**రాయచోటి రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త:** రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డు ఎల్ఐసీ కాలనీలో మైదుకూరు ఖ్యాతీశ్వర్ ఫ్యామిలీ నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీక దీపావళి



**రాయచోటి రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త:** దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీకగా దీపావళి నిలుస్తుందని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయాలకు ప్రతి రూపం దీపావళి అని పేర్కొన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తిల శోభావాళి అని, ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఈ దీపావళి అని ఆయన పేర్కొన్నారు. దీపావళి ఏపీకి విజయాల వరుస కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.